

# "అమ్మా! నన్ను పాతిపెట్టు"

"అబ్బ! ఎంత ఎండ! ఎంత వేడిగా వుందీ వాతావరణం!" అనుకోకుండా వుండలేకపోయింది. డాక్టరు శిల్ప కిటికీ లోంచి ఒంటిపై పడ్తున్న ఎండనూ దానిలో వేడినీ నిగ్రహిస్తూ కర్టెన్ పూర్తిగా లాగి సర్దింది.

" సిస్టర్! ఇంకా ఎవరైనా ఉన్నారా?" లోపలికి వచ్చిన సిస్టర్‌ను చూసి. "ఎస్. డాక్టర్. ఒక అమ్మాయి, ఆమె భర్తా, అత్తగారనుకుంటాను ముసలావిడా ఉన్నారు. ప్రెగ్నెన్సీ కేసనుకుంటా. వాళ్ళే వున్నారు" సిస్టర్ శాంతి. "సరే పంపించు చూసి వెళ్తాను" అంది శిల్ప.

దండాలమ్మా! డాక్టరమ్మా' అంటూ లోపలికొచ్చిన వాళ్ళను చూస్తూ చిరునవ్వుతో "రండి. కూర్చోండి" అంది ఎదురుగా వున్న కుర్చీలను చూపించి డాక్టరు శిల్ప. "ఈసారి నీవే కాపాడాలమ్మా! నా కోడలి చూలిని. మా గూడెంలో అందరూ నీ చెయ్యి చల్లని చెయ్యి అని చెబితే ఈసారి ఆ మాయదారి మంత్రసానికి చూపించకుండా ఇలా వచ్చాం తల్లీ. నీదే భారం ఇక," అంది, దాదాపుగా ఏభయి పైనే వున్న ముసలావిడ గుక్క తిప్పుకోకుండా, శిల్పను చూస్తూ రెండు చేతులూ జోడించి.

"సిస్టర్! ఈమెను టేబిల్‌పై సెట్‌చేసి బి.పి. రిపోర్ట్ చెయ్యి. అలాగే యూరిన్ చెక్ చెయ్యి. లోపలికి వెళ్ళమ్మా" అంది శిల్ప, ముసలావిడ తన కోడలిగా చెప్పిన ఆమెను చూస్తూ. మనిషి అతి పేదగా పలచగా వుంది. పొట్ట కాస్త పెద్దదిగా వుంది. నీరసంగా రక్త హీనత వున్నట్టుగా వుందనుకుంది మనస్సులో.

" చెప్పమ్మా! ఏ ఊరు మీది? ఎన్నో కాన్పు మీ కోడలికి" అంది. " ఏం చెప్పను తల్లీ! పది మైళ్ళవ.

తలమున్న గూడెం తల్లి మాది. వీడొక్కడే మా పోరడు. పెళ్ళిచేసి రెండు ఏళ్ళయింది. ఈడి

—ఎమ్.సి.హెచ్. పూర్ణచంద్రరావు

ఈడోళ్ళు అప్పుడే తండ్రులయిపోయారు. రెండు సార్లు చూలొచ్చి నాది కానీ మధ్యలోనే పోయినయ్యి తల్లీ. గూడెంలో వున్న ఆ మంత్రసాని వచ్చి చూసేది. ఏవేవో యిచ్చేది. నీళ్ళాడిన తర్వాత ప్రతిసారీనూ. నేను బతికుండగానే ఈడి కడుపున కాయ కాస్తే చూసి చద్దామంటే ఏదీ వచ్చే పోయే కడుపాయే" అంది ఏకబిగిన

శిల్ప నవ్వుతూ ఆమె కొడుకును చూసింది. ఒద్దికగా పంచె కట్టుతో పల్లెటూరి అమాయకత కళ్ళలో నింపుకుని భార్య వెళ్ళిన రూం వైపే ఆదుర్దాగా చూస్తున్నాడు. మెల్లగా లేచి ఆ రూంలోకి నడిచింది డాక్టరు శిల్ప.

" మరేం భయం లేదు, నే చూస్తానుగా. సిస్టర్ ఎలా వుంది" అంటూ.

"బాగానే వుందమ్మా నీ కోడలు. ఇప్పుడు ఐదో నెల. అంతా ఇప్పటికి బాగానే వుంది. మందులు,

11-1-91

ఇంజక్షన్లు క్రమం తప్పకుండా వాడాలి. ప్రతి నెలానూ అలా వాడితే జాగ్రత్తగా పండంటి బాబును ఎత్తుకుందువుగానీ. ఆ తర్వాత ఉంటావో, వెళ్ళిపోతావో నీ ఇష్టం'' అంది నవ్వును పగడాల పెదిమల మధ్య ఆపుకుంటూ.

''అంటే, ఎక్కడకమ్మా వెళ్ళడం?'' అంది ఆ ముసలావిడ.

''అదేనే పైకెళ్ళి పోతాన్నావ్ కదే, ఇందాక డాక్టరమ్మతో, ఆ విషయం అన్నమాట'', అన్నాడు, అప్పటిదాకా ఒద్దికగా నిల్చున్న కాబోయే తండ్రీ, ఆ ముసలావిడ కొడుకూ!

''అవునామ్మా?'' అంది తనూ నవ్వేస్తూ. ''అప్పుడే ఎలా వెళ్తా నమ్మా? నా మనవడితో ఆడాలా, పాడాలా'' అంది తన్మయత్వంతో.

''ఇదిగో ఈ మందులూ, టానిక్కులూ కొని వాడండి. మళ్ళీ వారం తర్వాత రండి. మంచి బలమైన తిండి పెట్టు నీ కోడలికి'' అంది లేస్తూ.

సాయంత్రం ఆరుగంటలయింది. ''ఏమిటీయన ఇంకా రాలేదూ?'' కన్సల్టింగు రూంలో కూర్చుని ఆలోచన్లో పడింది శిల్ప. పేషెంట్సు పల్చగా వున్నారు. అందర్నీ చకచకా చూసింది. ఫోన్ తీసి ఓ నెంబరుకు రింగ్ చేసింది. ''హలో డాక్టర్ మాధురీ ఉన్నారా? నేను డాక్టర్ శిల్ప''ను అంది. ''ఆ ఇంకా ఆపరేషన్ థియేటర్లోనే ఉన్నారా! ఆయన కూడానా అంటే సుశీల్ కూడానా! సర్లే! నే ఫోన్ చేశానని చెప్పండి'' ఫోన్ పెట్టేసింది.

కాలం పరిగెడుతోంది పరుగు పరుగున. శిల్పకు దూరం నుంచి వస్తున్న కారు హెడ్ లైట్స్ వెలుగు తమ నర్సింగ్ హోం వైపుండడం చూసి 'వస్తున్నట్టున్నాడు' అనుకుంది. అంతలోనే పోర్టికోలో ఆగింది. డాక్టర్ సుశీల్ దిగాడు. ఎదురుగా వున్న భార్యను చూస్తూనే ''సారీ శిల్పా బాగా లేటయింది కదూ'' అంటూ. ''దాన్ని జాగ్రత్తగా లోపలికి తీసుకెళ్ళు'' అన్నాడు డ్రైవర్‌తో.

భర్తతో తనూ నడుస్తూ ''ఏంటది'' అంది ఆసక్తిగా. ''చూస్తావుగా, నీకు చాలా ఇంట్రస్ట్ కలిగించేదే'' అన్నాడు సుశీల్.

డ్రైవర్ చేతిలోని జార్‌ను, అందులోనివస్తువునీ చూసి, ''ఆ..అది హైడ్రో ఎన్‌సెఫిలస్ ఫీటస్ కదూ'' అంది ఆశ్చర్యంగా.

''ఆ! అవును. ఆపరేషన్ కేసు చాలా క్రిటికల్ పొజిషన్ లోంచి బయటపడింది ఆ అమ్మాయి. ఒకటే ఏడుపులు వాళ్ళ పేరెంట్స్. బాగా వున్నవాళ్ళు. పైగా చాలా కాలం తర్వాత మొదటి కాన్పుట. ఇదిగ ఇలా అయింది!'' అన్నాడు డాక్టర్ సుశీల్ తను అటెండ్ అయిన ఆపరేషన్ విషయాలు చెబుతూ.

''ఆ ఫీటస్‌ను పారేయబోతుంటే నేనే తీసుకెళ్ళతానని అన్నా. డాక్టర్ వాసంతి జార్‌లో వేసి ఇచ్చింది. తనకీ నీ ఇంట్రస్ట్ తెల్సుగా'' అన్నాడు. దాన్ని జాగ్రత్తగా అప్పటి వరకూ తాము సేకరించిన రకరకాలుగా వున్న జార్స్ వున్న గదిలో ఒక మూలగా వుంచుతున్న శిల్పతో.

''మంచి పని చేశారు.'' అంది భర్తను మెచ్చుకుంటూ, ఆ జార్‌లోని మృతబాలుని శరీరాన్ని చూస్తూ. శరీరం సైజు కంటే రెట్టింపు సైజులో వుంది శిరస్సు.

ఒకసారి చుట్టూ చూసింది. ట్యూబ్ లైట్స్, షేడ్ లైట్స్ వెలుగులలో అరలు అరలుగా వున్న షెల్ఫ్‌లలో నీటుగా భద్రపరచబడిన అనేక రకాలైన మాంస ఖండాలు. కిడ్నీలో రాళ్ళు, గర్భసంచిలో గడ్డలు, ఎదిగీ ఎదగని శరీరాలతో వున్న మృత

> ''ఎటువంటి సెంటిమెంట్లకూ నేను లోను కాను, నీవు కావద్దు. మనకే ఇటువంటి బిడ్డ పుట్టినా సరే మనం ప్రిజర్వ్ చేయాలి'' — అనుకోవడం అనడం వేరూ, ఆచరణ వేరూ! 'సెంటిమెంట్లకు లోను కాను' అనుకుంటే కాకుండానూ వుండరు. అది బలమైన తల్లీబిడ్డా సంబంధమైనప్పుడు, 'సెంటిమెంట్'కు మించిన బంధం కాక తప్ప లేదు.

శిశువులు, ఇలా రకరకాలుగా సేకరించబడిన మాంస శకలాలు వైద్య పరిభాషలో 'స్పెసిమన్స్'.

వారిరువురూ చేసిన ఆపరేషన్స్‌కు ఉదాహరణలుగా, నైపుణ్యానికి నిదర్శనాలుగా, భగవంతుని సృష్టికి తార్కాణాలుగా ఆ గదికి తోరణాలుగా ఉన్నాయి.

ఆ గది ఒక మ్యూజియం వారికి. ఆ హాస్పిటల్‌కు వైద్య విద్యార్థులు సిటీ నుంచి ఇరవై మైళ్ళ దూరంలో వున్నా ఇటువంటి స్పెసిమన్స్‌ను స్టడీ చేయడం కోసం వస్తుంటారు ఎక్కువగా.

విశాలమైన ప్రదేశంలో హాస్పిటల్, నివాసంకు వీలుగా రెండు బిల్డింగులుగా కట్టుకున్నారు శిల్పాసుశీల్. దాదాపుగా ఆరేడు సంవత్సరాలు రాత్రింబగళ్ళు శ్రమకోర్చి మంచి మనసులతో వైద్య సేవ చేస్తూ దాదాపు గ్రామం ముప్ఫయి కిలోమీటర్ల చుట్టుప్రక్కల వారందరికి కనబడే దైవాలుగా మన్ననలందుకున్నారు.

ఎంతటి కష్టమైన ఆపరేషనయినా సునాయాసంగా చేసేవారు. సక్సెస్ అయ్యేవారు, చాలా మినిమమ్ ఎక్విప్‌మెంట్‌తో ఎటువంటి గర్వం లేకుండా తోటి డాక్టర్స్‌కు కూడా సహాయపడే (విధి నిర్వహణలో) వారిద్దరంటే చాలామంది వైద్యులకు కూడా అభిమానమే.

ఆ రోజు అన్ని రోజుల్లాగానే అతి సాధారణంగా తెల్లారింది. సుశీల్, శిల్పలు ఇంకా కన్సల్టింగ్ రూంలోకి రాలేదు. లేత సూర్యుని చిన్నారి కిరణాలు అల్లరిగా వస్తున్నాయి.

''వచ్చేస్తారు కబురుచేసాం, ఏం కంగారు పడొద్దు, ఊరుకో!'' ''అమ్మా ఆ.. నొప్పి'' అంటూ గింజుకుంటున్న, బాధపడ్తున్న అమ్మాయిని ఓదారుస్తున్నారు స్టాఫ్ నర్సులు.

''ఆ ఏంటీ, నొప్పులొస్తాయి. అలాగే కంగారు పడొద్దు మరీ, ఓర్చుకో'' అంటూ చకచకా ఎగ్జామిన్ చేసింది శిల్ప వస్తూనే. సుశీల్ కన్సల్టింగ్ రూంలో తతిమ్మా పేషెంట్సును చూస్తున్నాడు.

పాపం కళ్ళ నీళ్ళతో ఆ ముసలావిడ, ఆమె కొడుకూ లేబరు రూం బయట నిల్చుని వున్నారు దీనంగా.

మధ్యమధ్యలో అరుపులు వినబడుతున్నాయి. కాలం నెమ్మదిగా బరువుగా సాగుతున్నట్లుంది. ఒక్కసారిగా అరుపులు ఆగిపోయినయ్యి.

చెవులు రిక్కించి విన్నా వినబడలేదు పసిపిల్ల ఏడుపు ''కేర్ కేర్'' మని ఆ ముసలావిడకు. కీడు శంకించింది మనస్సు. గబగబా గది దగ్గరకు వచ్చింది.

''జాగ్రత్తగా వాష్ చేసి ఆ జార్‌లో ఉంచండి. డాక్టరుగార్ని పిలవండి ఒకసారి'' అంది శిల్ప నర్స్‌తో. నర్స్ హడావిడిగా బయటకు వచ్చి సుశీల్ రూం వైపు వెళ్ళింది. ''ఏంటమ్మా డాక్టరమ్మా ఎలా ఉందీ? మా కోడలికి! పిల్లా! పిల్లాడా!!'' అంది కంగారుగా ముసలావిడ.

''పిల్లాడే'' అంది శిల్ప. ''అలా అక్కడే ఉండు. లోపలికి రావొద్దు అపుడే'' అంది. ఆగిపోయింది గది బయటే ఆ ముసలావిడ.

సుశీల్ గబగబా వచ్చాడు శిల్ప దగ్గరికి. ''ఏంటీ అరే ఎన్‌ఎన్‌సెఫాలస్'' అన్నాడు. అపుడే డెలివరీ అయ్యి తాజాగా గాజు జాడీలోకి వెళ్లడానికి తయారవుతున్న పిల్లవాని మృతదేహాన్ని చూపిస్తూ-

పాపం. జరిగింది అర్థం అయ్యి మూగగా రోదిస్తున్న ఆ అమ్మాయిని చూసి జాలివేసింది సుశీల్‌కు.

'' ఏం ఏం చేస్తారు? నా మనవణ్ణి మాకివ్వరా?'' అంది ముసలావిడ. జరిగింది తెల్సిం తర్వాత కోడల్ని గుండెల్లోపొదవికొని దహనం అదీ చేయాలి కదమ్మా

''వద్దులే ఇక్కడుంటాడులే జాగ్రత్తగా. ఏం బాధ పడొద్దు ఇంకా బోలెడు వయస్సుందమ్మా కోడలికీ, కొడుక్కీ! నీవు అధైర్యపడక ధైర్యం చెప్ప వాళ్ళకి'' అంది శిల్ప. ''ఈసారి జాగ్రత్తగా చూద్దాం మొదటి నుంచీ'' బాధపడుతూ అంది.

''అమ్మా డాక్టరమ్మా! మా బాబును చూసుకోడానికి రావొచ్చా?'' అంది ప్రేమగా ఆ గాజు జాడీలో నిద్రపోతున్న ముడుచుకుని ఉన్న పిల్లవాని శరీరాన్ని చూసి. తలపై పెంకులేక ఒక చర్మపు పొర అతి పల్చగా కప్పబడివుంది.

"ఓ తప్పకుండా! ఎప్పుడు చూడాలనుకుంటే అపుడు రావొచ్చు నువ్వు" అంది శిల్ప చాలా ఈజీగా. ముసలావిడ మెల్లగా ఆ గాజు జాడీ దగ్గరకు వచ్చి మెల్లగా చేతులతో తడిమి పెదాలను ఆర్తిగా జాడీపై ఆనించి కళ్ళు తుడుచుకుని కోడలు, కొడుకుతో పాటు బయటకు నడిచింది భారంగా.

ఇదంతా చూస్తున్న సుశీల్‌కు కదుపు దేవినట్టయింది.

వాళ్ళు వెళ్ళిం తర్వాత మెల్లగా అన్నాడు సుశీల్ "పోనీ ఇచ్చేస్తే బాగుంటుందేమో ఆ జాడీని." "నో! ఇటువంటి స్పెసిమన్ మన దగ్గర లేదు. ఎలా ఇస్తాం! అయినా ఎటువంటి సెంటిమెంట్లకూ నేను లోను కాను నీవు కావద్దు. శీల్! ఇదే చెబుతున్నా, ఒకవేళ మనకే ఇటువంటి బిడ్డ పుట్టినా సరే మనం ప్రిజర్వ్ చేయాలి. తెల్సిందా! వీటి వలన చాలా ఉపయోగాలుంటాయి మన వైద్య విద్యార్థులకు కానీ, మన వైద్య రంగానికి కానీ" అంది ఆవేశంగా.

"ఓకేట్ ఈజీ శిల్పా. ఎందుకంత ఆవేశపడ్తావ్? అంతా నీ యిష్ట ప్రకారం జరుగుతుంది సరేనా! మరీ అంత డెడికేషన్ పనికిరాదు" అన్న మాట లోపలే మింగేశాడు శిల్ప తీవ్రమైన చూపులు చూసి. భార్య అంటే ఎంతో ప్రేమో అభిమానమో అంత భయం కూడా. ఆమెకు బాధ కోపం తెప్పించడం సుశీల్‌కు చేతకానివి. శిల్పకు బాధవచ్చినా, కోపం వచ్చినా విల విలలాడిపోతాడు సుశీల్.

ఆ రాత్రి బెడ్ మీద భర్త గుండెలో గువ్వలా, అందమైన జడలో గులాబీ పువ్వులా ఒదిగిన శిల్ప, సుశీల్ చెవిలో గుసగుసగా అంది "నీకు ఆరు నెల్ల తర్వాత మంచి ప్రజెంటేషన్ ఇస్తా! అదేంటో చెప్పుకో!" అంది సిగ్గుగా కళ్ళు మూసుకుని.

"అమ్మదొంగా ఇంతాలస్యంగానా చెప్పడం!" అంటూ మెత్తని నున్నగా వున్న పొట్టను సుతారంగా తన పెదిమలతో ముద్దుల ముద్రలు వేస్తూ.

నెలలు గడిచాయి. ఆ రోజు హాస్పిటల్ చాలా హడావిడిగా ఉంది. సిటీ మంచి డాక్టర్ మాధురీ వచ్చింది హెల్ప్‌గా వుండడానికి. "ఆపరేషన్ అవసరమయ్యేటట్టుంది" అంది ఎగ్జామిన్ చేసి శిల్పను.

అప్పటికే శిల్ప సెడేషన్‌లో వుంచబడింది. చాలా నెర్వస్‌గా వుండడంచేత. మాధురీ బాగా పేరున్న సర్జన్. పైగా శిల్ప ప్రాణ స్నేహితురాలు. అందుకే పిలిపించాడు శిల్ప కోరికపై.

ఆపరేషన్ మొదలైంది సిజేరియన్. లోపలనున్న శిశువును చేతులతో తీస్తూ ఉలిక్కిపడింది శిశువును చూసి. సుశీల్ కూడా ఆశ్చర్యపోయాడు శిశువును చూసి. తమాయించుకుని మెల్లగా బేసిన్ వేసింది. కొద్దిగా కదిలి అచేతనంగా వుండిపోయింది ఆ శరీరం. అర్థం అయింది, ఆ డాక్టర్సు ఇద్దరికి.

గబగబా కుట్లు వేసేసి బయటకు వచ్చేసింది. మాధురి.

"సారీ! సుశీల్! వెరీ వెరీ సారీ" అంది. "ఇట్సాల్‌రైట్ డాక్టర్! మనం చేయగలిగేదేముందీ?" అన్నాడు నిరాశగా.

విషయం తెల్సిన శిల్ప తట్టుకోలేదని కంగారు మనసు నిండా నిండింది.

అలవాటు చొప్పున ఆ మృత శిశువును స్టాఫ్ ఒక గాజు జాడీలో భద్రపరిచి మ్యూజియంలో ఉంచారు, డాక్టరు చెప్పకపోయినా ఆ డాక్టర్స్ అభిరుచి తెల్సిన వాళ్ళవడం చేత.

జరిగింది తెలిసి చాలా బాధపడింది శిల్ప. భర్తకు ప్రజెంటేషన్ ఇవ్వలేకపోయినందుకు చాలా ఫీలయ్యింది. కొన్నాళ్ళు విశ్రాంతి కోసం భార్యను మావగారింటికి పంపించాడు. ఆ గ్రామానిక కొద్ది మైళ్ళ దూరంలో వున్న మరొక ఊరికి. తాను రెండ్రోజుల కొకసారి వెళ్తున్నాడు.

"అమ్మా! నేను మునిగిపోతున్నాను, నన్ను రక్షించు! అమ్మా!! నేను మునిగిపోతున్నాను, నన్ను తీయమ్మా!"

"వస్తున్నా, బాబూ వచ్చేస్తున్నా," అంటూ గబుక్కున లేచింది. పక్కనే పడుకున్న సుశీల్, శిల్ప అలా కంగారుగా అరుస్తూ లేవడం చూసి "ఏంటి? శిల్పా ఏమయ్యిందీ?" అడిగాడు. దగ్గరకు తీసుకుని. మొహం నిండా చెమటతో నిండిపోయింది. కంగా రుగా గుండెలు పైకీ క్రిందికీ వేగంగా ఊగుతున్నాయి. "ఏం లేదు, ఎవరో బాబు నీళ్ళలో మునిగిపోతూ అమ్మా! అని అరుస్తున్నాడు, మెలకువ వచ్చింది. అంతే." అంది.

తర్వాత కొన్నిరోజులకు తమ ఇంటికి వచ్చేశారు డాక్టర్లిద్దరూ.

ఎందుకో ఆ రోజు మధ్యాహ్నం మ్యూజియంలోకి వెళ్ళాలనిపించి లోపలికి వెళ్ళింది శిల్ప. ఎవరో గుసగుసగా 'ఎక్కడమ్మా రా' అని పిలుస్తున్నట్టు భ్రాంతి! గుండె గుబులు గుబులుగా వుంది. అటూ ఇటూ అసహనంగా తిరిగింది. తనకే తెలియడం లేదు. చాలా అశాంతిగా వుంది. చుట్టూ అన్ని పిండాలకూ ప్రాణాలొచ్చి "అమ్మా! అమ్మా!!" అన్నట్టు ఘోష. చెవిలో రొద.

"పాపం ఎంతైనా తల్లి కదరా చూడాలని ఉండదా ఎంత డాక్టరైతే మాత్రం", ఎవరో ఎవరితోనో అంటున్న మాటలు వినబడినై. అర్థం కాలేదు.

రాత్రి "అమ్మా మునిగి పోతున్నా! ఊపిరాడ్డం లేదు! నన్ను తీయమ్మా బైటకు ఇక్కడుండను. మంచి అమ్మవుగా, తియ్యమ్మా అందరూ ఎగతాళిగా చూస్తున్నారు, నీ దగ్గరుంచుకోమ్మా నాకు ఊపిరాడ్డం లేదు. నన్ను తియ్యమ్మా ఇక్కడుండను. నన్ను తీసేయమ్మా నన్ను తీసేసి పాతి పెట్టమ్మా! పాతి పెట్టమ్మా!", "వద్దు, వద్దు నిన్ను పాతిపెట్టను. నా ఒడిలో ఉంచుకుంటాను కన్నా," అంటూ అరుస్తూ. లేచిపోయింది నిద్రలోంచి శిల్ప. "అరెరే ఏంటిది? శిల్పా!

అంటూ బెడ్ మీద కూర్చొని శూన్యంలోకి చూస్తున్నట్టున్న శిల్పను పట్టుకుని అడిగాడు. "నా బాబు మునిగి పోతున్నాడు. పాతి పెట్టమంటాడేమిటే?" అంటూ ప్రశ్నించింది సుశీల్‌ను. కంగారు పడ్డాడు. తలా తోకా లేని శిల్ప మాటలకు.

"ముందు, మంచి నీళ్ళు త్రాగు!" త్రాగింది. "అవునూ, నాకు పుట్టిన బాబు ఎలా వున్నాడు? అసలు ఎందుకు చనిపోయాడు! ఇంతవరకూ ఆ విషయం ఏమీ చెప్పలేదు ఏమిటే!" నిలదీసింది. మ్యూజియంలో ఆ పిండాన్నుంచినట్టు తెల్సినా చెప్పలేదు. డాక్టరు సుశీల్ "నీవు కంగారుపడనంటే ఎగ్జయిట్ అవ్వనంటే చెబుతాను" అన్నాడు. మెల్లగా, ఉద్వేగంగా "చెప్పండి ఎటువంటిదైనా సరే నేనిప్పుడు వినాలి," అంది స్థిరంగా. చెప్పాడు, మృత శిశువు గురించి మెల్లగా, ఆమెలో రియాక్షన్‌ను గమనిస్తూ. అంతే సుడిగాలిలా లేచింది. పరుగు పరుగున బయటకు వచ్చింది. "శిల్పా! శిల్పా ఆగు ప్లీజ్ ఆవేశపడకు" వెంట పరుగు తీసాడు సుశీల్. మ్యూజియంలోకి



## అన్నింటిలో అగ్రస్థానం

భారత రాయబారులలో అగ్రగణ్యుడు శ్రీ కె.పి.ఎస్. మీనన్, ఆయన అన్నింట్లోనూ ప్రథముడుగా వుండేవారు. ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణి విద్యార్థిగా ఉత్తీర్ణుడు అయ్యారు. ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్ష 1921 లో లండన్‌లో జరిగినప్పుడు ప్రథముడుగా వచ్చారు. ప్రథమ భారతీయుడు ఆయన.

ప్రపంచ దేశాలన్నింటిలో పర్యటించారు. హైదరాబాద్, భరత్‌పూర్ ఈశాన్య ప్రాంతం, బెలూచిస్తాన్, శ్రీ లంక, జాంజిబార, తూర్పు ఆఫ్రికా, రష్యా, హంగేరీ పోలెండ్ మొదలైన దేశాలు తిరిగారు. ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారు.

ఆయన చైనాకు, మొదటి భారత రాయబారిగా నియమింపబడ్డారు.

కొరియా పునరైక్యతకు మిత్ర రాజ్యసమితి ఏర్పాటు చేసిన కమిషన్‌కు ఆయన 1947 లో అధ్యక్షత వహించారు.

ఉద్యోగ విరమణ చేశాక సంగీత నాటక అకాడమీ, భారత సోవియట్ సాంస్కృతిక సంఘ అధ్యక్షులుగా పనిచేశారు.

1979 ఆయనకు అంతర్జాతీయ శాంతి బహుమతి, 1959 లో పద్మభూషణ్‌లు లభించాయి.

1944 లో 125 రోజులు, కాలి నడకన, గుర్రంమీద ప్రయాణించి హిమాలయాలు దాటి చైనా వెళ్ళారు.

—ఎం.ఎస్.ఎం.

పరుగెత్తింది. నిద్ర ముంచుకొస్తున్నా బలవంతాన కళ్ళు తెరుచుకుని డ్యూటీ చేస్తున్న స్టాఫ్ కంగారుగా లేచి దారి యిచ్చారు శిల్పకు.

శిల్ప మనస్సు, శరీరంలో అణువణువూ ఘోషిస్తున్నాయి."బాబూ ఎక్కడరా? ఎక్కడ దాక్కున్నావమ్మా. నే వచ్చేశా ఎక్కడమ్మా నీవు?"ఆమె గుండె గోడలు ఆవేదనతో కదిలిపోతున్నాయి. 'రొమ్ములు పాలతో పొంగి పొర్లుతున్నాయి. ఒళ్ళంతా చెమటతో నిండిపోయింది." మీ అమ్మను రా! వచ్చేశాను. రోజూ నన్ను పిలిచేది నీవేనని తెలియక రాలేదు రా కన్నా. నన్ను క్షమించరా!" చుట్టూ కంగారుగా, ఆర్తిగా చూస్తోంది. అమూల్య రత్నాన్ని పోగొట్టుకున్న దానిలా అక్కడున్న గాజు జాడీల్లో 'నున్న మాంస ఖండాల్ని చూస్తూ అటూ ఇటూ తిరిగింది. చెవుల్లో హోరుగా ఉంది.

" అమ్మా! అమ్మా నేనిక్కడ, నేనిక్కడున్నా రా! ఎన్ని రోజుల్నించి పిలుస్తున్నానో ఇప్పుడొచ్చావా! పోనీలే ఇప్పుడైనా వచ్చావు." ఇలా చెవుల్లో మృదువుగా, ఆనందంగా వేణుగానంతో వినబడుతోంది. అన్ని పిండాలూ కళ్ళు తెరిచి 'అమ్మా రావూ!' అని చేతులు జాపుతున్నట్టుగా ఫీలవుతోంది.

వెతుకుతున్న ఆమె కాళ్ళు ఒక చోట ఆగాయి. ఆ గాజు జాడీ దగ్గరకు ఒక్క గెంతులో వెళ్ళి నిల్చుంది. ఎన్నో యుగాలుగా కనబడని తన ప్రాణానికి ప్రాణమైన వస్తువు ఇప్పుడే కనబడినట్లుగా 'బాబూ' అంటూ ఆ జార్‌ను రెండు చేతుల్లోకి తీసుకుంది. కళ్ల వెంట కన్నీరు ధారాపాతంగా వస్తుండగా ఆ జార్‌ను తమకంగా, ఆర్తిగా మాతృత్వంతో నిండిన ఆ గుండెలకు అద్దుకుంది. పిచ్చి పిచ్చిగా ఆ జార్ చుట్టూ ముద్దులు పెట్టింది.

" నే వచ్చా రా! కన్నా నీ కింకే ఏ బాధా ఉండదు. మీ అమ్మను వచ్చేశాగా. నా ఒడిలో బజ్జోరా నెచ్చగా." వెక్కిళ్ళతో ఆమె గుండెలు అదురుతున్నాయి. ఇపుడామెలో ఎలాంటి ఆవేశం లేదు. అంతా తుపాను వచ్చి వెళ్ళిన తర్వాత వాతావరణం ఆమె మనస్సులో ఒక నిర్ణయానికొచ్చినట్టుగా ఆమె మొహంలో ఒక స్పష్టత. నిశ్శబ్దంగా ఒక చోట నుంచుని చూస్తున్నాడు డాక్టర్ సుశీల్, శిల్పనూ ఆమెలో సంఘర్షణనూ, తర్వాత చల్లారిన ఆమెలో ఘర్షణనూ। ఆమెను వారించకుండా అలానే గమనిస్తున్నాడు.

అప్పుడు చూసింది మిగతా పిండాల్ని, గాజు జాడీల్లో నిస్సహాయంగా వున్న వాటిని. తననే వింతగా చూస్తున్న స్టాఫ్‌ను రమ్మని సైగ చేసింది. కారులో వాటినన్నింటినీ పెట్టించింది భద్రంగా.

నిల్చుని తననే చూస్తున్న సుశీల్‌ను చూసింది. జీవం లేని నవ్వుతో 'ఇదుగో ఇదే నా ప్రజంటేషన్.' అంది తన రెండు చేతుల్లో ఉన్న గాజు జాడీని చూపిస్తూ. మౌనంగా చూస్తున్నాడు సుశీల్.

మెల్లగా కారులో కూర్చుంది. అర్థం చేసుకున్నాడు సుశీల్. డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు. కారు ముందుకు కదిలింది.

శిల్ప మనస్సు స్థిరంగా, నిశ్చలంగా ఉందిప్పుడు. ఒడిలో, తన శరీరాన్నీ తనలో భర్తలో అణువులన్నీ కలిపి రూపు తెచ్చుకొని తనని చీల్చుకొచ్చిన తన బాబు ముడుచుకొని ఉన్నాడు. పెద్ద తల, చిన్న చిన్న చేతులు. కాళ్ళు లేవు. కళ్ళు పూర్తిగా లేవు. రెండు గుంటలు ఆ స్థానంలో గెడ్డం గొంతులో కలిసిపోయింది. ముక్కు లేదు. నోరు స్థానంలో చిన్న గుంట. వైద్య భాషలో 'సైక్లోప్స్' ప్రొఫెసర్ చెప్పిన పాఠం, మెడికల్ కాలేజీలో తను చూసిన స్పెసిమన్స్ గుర్తొచ్చి చిన్నగా నవ్వుకుంది. శిల్ప. ఆ జార్‌లో మాత్రం తన బాబు 'దట్వాల్' ముద్దు పెట్టుకుంది మెల్లగా.

కారు సాగిపోతోంది. శ్మశానం వైపుగా తూర్పున సూర్యుడు పుడమి తల్లి గర్భాన్ని చీల్చుకుంటూ బయటకు వస్తున్నాడు మెలమెల్లగా. ●


## మీ ఇంట్లో బుడుగు!




ముళ్ళపూడివారి బుడుగుని చూస్తున్నారు గదా... పిల్లలున్న ప్రతి ఇంటా బుడుగు, సీగాన పెసూనాంబలు వుంటారు. అదిగో ఆ బుడుగు, సీగాన పెసూనాంబల ఆకతాయితనాన్ని... మాటల మూటల్ని ఓ కాగితం మీద పెట్టి (మీ ఇంట్లోని మీ బుడుగు, సీగాన పెసూనాంబల ఫోటోతో సహా...) మాకు పంపండి. వారం వారం ప్రచురిస్తాం. అలా పత్రికలో కనిపించిన బుడుగుకి, సీగానపెసూనాంబకి

# 4 రైమ్స్ క్యాసెట్లు!!!

బహుమతిగా అందిస్తాం.

మీ బుడుగుకి, సీగానా పెసూనాంబలకి 4 రైమ్స్ క్యాసెట్లు అందజేస్తున్నవారు:

**SONOVISION ENTERPRISES**

**ELURU ROAD , VIJAYAWADA-2**